# NATIONAL SERVICE SCHEME

# ANNUAL REPORT

# 2018-19

V E L A G A P U D I R A M A K R I S H NA

## SIDDHARTHA ENGINEERING COLLEGE

(Autonomous) Kanuru, Vijayawada, Andhra Pradesh – 520007

# INDEX

| S.No | Date | Activity Name | Location |
|---|---|---|---|
| 1 | 21-06-2018 | International Yoga Day | VRSEC |
| 2 | 20-07-2018 | Rs.24,000.00 Worth Note Books Distribution | ZPH School, Patamata |
| 3 | 29-07-2018 | Tree Plantation | Ganguru |
| 4 | 02-08-2018 | Unnat Bharat Abhiyan 2.0 Started | China ogirala |
| 5 | 05-08-2018 | Unnat Bharat Abhiyan 2.0 | China ogirala |
| 6 | 06-08-2018 | Unnat Bharat Abhiyan 2.0 | Kanuru |
| 7 | 07-08-2018 | Unnat Bharat Abhiyan 2.0 | Kasaranenivaripalem |
| 8 | 15-08-2018 | Unnat Bharat Abhiyan 2.0 | Chodavaram |
| 9 | 23-08-2018 | Diabetic Camp and Seminar | VRSEC |
| 10 | 06-09-2018 | Sanitary Napkins Distribution and Awareness Program | ZPH School, Patamata |
| 11 | 07-09-2018 | Sanitary Napkins Distribution and Awareness Program | ZPH School, Patamata Lanka |
| 12 | 08-09-2018 | Seminar on Girls Health Problems | VRSEC Ladies Hostel |
| 13 | 12-09-2018 | Clay Vinayak Ideal Distribution | VRSEC |
| 14 | 19-09-2018 | Food Donation in Old Age Home | Kanuru |
| 15 | 27-09-2018 | Rs. 17,500.00 Worth Note Books distribution | ZPH School, Tadigadapa |
| 16 | 30-09-2018 | Unnat Bharat Abhiyan 2.0 | Ammenapuram |
| 17 | 01-10-2018 | Old Age Home Visit on the Occasion of World Old People Day | Kanuru |
| 18 | 05-10-2018 | Mega Blood Donation | Benz Circle |
| 19 | 23-10-2018 | World Restart A Heart Day | VRSEC |
| 20 | 30-10-2018 | Voter Enrollment Drive | VRSEC |
| 21 | 29-11-2018 | Seminar on Energy Conservation | VRSEC |
| 22 | 10-01-2019 | Blood donation and grouping camp | VRSEC |
| 23 | 17-02-2019 | Chatrapathi Award | Nellore |
| 24 | 25-02-2019 | Sanitary Napkins Distribution and Awareness Program | ZPH School, Tadigadapa |
| 25 | 27-02-2019 | Blankets and food distribution | Benz Circle |
| 26 | 16-03-2019 | Geometry boxes distribution to X Students | ZPH School, Patamata |
| 27 | 23-03-2019 | Voter Awareness Drive | VRSEC |
| 28 | 25-03-2019 | Old age home visit | Poranki |
| 29 | 30-03-2019 | Guest lecture on ‘Women Wellness’ in association with Anti Sexual Harassment Cell | VRSEC |
| 30 | 09-04-2019 | Young Voter Awareness Program | VRSEC |

01 Event: International Yoga Day

Date: 21-06-2018

No. of Students: 608

No. of Faculty: 50

Location: VRSEC Auditorium






# ఘనంగా యోగ దినోత్సవం



సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో యోగ చేస్తున్న విద్యార్థినులు



కేసీపీలో యోగ చేస్తున్న సీఓఓ వెంకటేశ్వరరావు

**పెనమలూరు:** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో ఎన్ఎస్ఎస్, ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా చేశారు. ప్రముఖ యోగ శిక్షకుడు వీవీఆర్ మూర్తి ఆసన, ప్రాణామాయాలతో శిక్షణ ఇచ్చి వాటి ప్రముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ రత్నప్రసాద్ మాట్లాడతూ విద్యార్థులు యోగా చేయటం దినచర్యగా ఉండాలన్నారు.యోగా వలన రుగ్మతలు రాకుండా ఉండటమే కాకుండా మానసిక ప్రశాంతత ఉంటుందిన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగం అధిపతి డాక్టర్ కె.రామచంద్ర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్ర, ఫిజికల్ డైరెక్టర్ కేవీఆర్కే ప్రసాద్, అధ్యాపకుడు నీలాంబరం నాయక్, సత్యనారాయణ, మేజర్ సెల్వం, సుబేదార్ రామన్ పాల్గొన్నారు.

**ధనేకుల ఇంజినీరింగ్ కాలేజీలో..**

గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కాలేజీలో యోగ దినోత్సవాన్ని ఘనంగా చేశారు. కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్‌ఠాగూర్, కార్యదర్శి భవనీప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కడియాల రవి పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారి వి.సుబ్బరాజు ఆధ్వర్యంలో విద్యార్థులు యోగ చేశారు.

**వణుకూరులో..**

వణుకూరులో విజయవాడ నెహ్రూ యువ కేంద్రం, చైతన్య మహిళా మండలి, ఆశాజ్యోతి ఆదరణ స్వచ్ఛంద సేవాసంస్థ సంయుక్తంగా ఆధ్వర్యంలో యోగ దినోత్సవం నిర్వహించారు. పిరమిడ్ యోగ మాస్టారు ప్రసాద్ సూర్య నమస్కారాలు చేయించారు. కన్వీనర్ రాజ్యలక్ష్మి, ప్రమీళారాణి పాల్గొన్నారు.

**యోగతో ఆరోగ్యం**

**ఉయ్యూరు:** యోగ మనిషి భావోద్వేగాలు అదుపులోకి వచ్చి ఆరోగ్యంగా జీవించేందుకు దోహదపడుతుందని కేసీపీ సీఓఓ జీ వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కేసీపీ కర్మాగారంలో గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉద్యోగ కార్మికులతో కలసి యోగ చేశారు. ఆయన మాట్లాడుతూ, యోగతో మానసిక ఆరోగ్యం పెంపొందించబడుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో పని ఒత్తిడిలతో ఎందరో అనారోగ్యాల బారిన పడుతున్నారని, వీటిని అధిగమించేందుకు యోగ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని సూచించారు. స్థానిక విశ్వశాంతి విద్యాసంస్థల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల డైరెక్టర్ మాదల సూర్యశేఖర్ యోగా వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి



ధనేకుల ఇంజినీరింగ్ కాలేజీలో..



సాక్షి Fri, 22 June 2018
epaper.sakshi.com/c/29734435

**Objective:**

The main objective behind this observation is to make this ancient practice popular among the present generation of people who are unaware of its benefits. Adopting this practice is believed to provide significant relief from physical ailments and mental tension which plagues our day to day life.

- International Yoga Day aims to develop the habit of meditation among youngsters so that they can enjoy more peace of mind and self-awareness, which is essential for a stress-free existence.
- Yoga helps to keep the internal organs in the body to function properly by increasing the oxygen and blood flow. Proper oxygen and blood supply to all the vital organs helps to diminish the occurrence of major diseases related to the heart, lungs, kidneys and other vital organs.

- World Yoga Day aims to educate people about the various means of overcoming stress naturally without resorting to any artificial medicine.

**Outcome**

People from different communities brought together through the practice of yoga, so that they can eliminate all types of negativity from their lives and gain control over their emotions as well as health ailments which often acts as the major hindrance in our path of self-development.

- Yoga practitioners believe that when a person connects with Mother Nature with both his mind and soul, he achieves a greater level of consciousness which helps him to be at peace with his surroundings. This level of consciousness would invariably lead to world peace as more and more people starts practicing Yoga.
- Practicing yoga would lead to stronger bonds between people from different background, irrespective of caste, religion or language barriers. It would help to promote the feeling of communal harmony and create a conjugal atmosphere for global peace.
- People are able to have a correct opinion about this form of well-being, which is not only easy to practice but is also extremely effective on a long term basis.

02 Event: Note Books Distribution

Date: 20-07-2018

No. of Students: 10

No. of Faculty: 06

Location: ZPH School, Patamata









## విద్యార్థులు బాగా చదువుకోవాలి

**పటమట, న్యూస్‌టుడే:** వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఎకోక్లబ్‌తో కలిసి పటమటలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను శుక్రవారం పంపిణీ చేశారు. కళాశాలలోని పాత పుస్తకాలు, పేపర్లను సేకరించిన ఎకో క్లబ్ సభ్యులు, ఐటీసీ వారికి అందజేసి, దానికి ప్రతిగా పుస్తకాలను తీసుకున్నామని డాక్టర్ కవిత, డాక్టర్ శ్రీలక్ష్మి, మౌనికలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఉద్యోగాలను సంపాదించి, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రిన్సిపాల్ చేతుల మీదుగా 217 మంది విద్యార్థులకు రూ.24వేలు విలువగల పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఇన్‌ఛార్జి డాక్టర్ రత్నాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కొల్లా నరేంద్ర, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రియాంక, శ్రావ్య, గౌరినాగ్, సుమంత్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న రత్నప్రసాద్

**Objective**

To render assistance to less privileged children for education, care to establish social welfare

**Outcome**

Donation of Books and stationary.

03 Event: Tree Plantation

Date: 29-07-2018

No. of Students: 20

No. of Faculty: 02

Location: Anjaneya Swamy Tample, Ganguru





# కాలుష్య రహిత సమాజ స్థాపనకు కృషి

**ఉయ్యూరు:** కాలుష్య రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఉయ్యూరు టౌన్ ఎస్ఐ సత్యశ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని పలుచోట్ల టౌన్ పోలీసులు వనం - మనం కార్యక్రమాన్నిఆదివారం నిర్వహించారు. ఎస్ఐతో పాటు సిబ్బంది మొక్కలు నాటారు. ఎస్ఐ మాట్లాడుతూ, మొక్కల పెంపకం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు.

**వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి..**

వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకుని విద్యనభ్యసించాలని ఎస్ఐ సత్యశ్రీనివాస్ కోరారు. శ్రీశ్రీనివాస విద్యాసంస్థల్లో ఆదివారం విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించారు. చట్టాలు, మహిళలకు పోలీస్ శాఖ చేస్తున్న సేవలు, విద్యార్థులు నడుచుకోవాల్సిన తీరు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ పరుచూరి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

**మొక్కలు నాటిన ఇంజినీరింగ్ విద్యార్థులు**

**గంగూరు(పెనమలూరు):** గంగూరులోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఇంజినీరింగ్ విద్యార్థులు ఆదివారం మొక్కలు నాటారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఆలయం వద్ద స్వచ్ఛాభారత్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆలయ పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు తొలగించారు.అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్ర మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రతీ ఆదివారం స్వచ్ఛాభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు సమాజసేవ చేసే విదంగా కృషి చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో సివిల్ అధ్యాపకుడు యూవీ.నారాయణ,విద్యార్థులు పాల్గొన్నారు.



**మొక్క నాటుతున్న ఎస్ఐ సత్యశ్రీనివాస్**



**గుడి ఆవరణలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు**

సాక్షి Mon, 30 July 2018
epaper.sakshi.com/c/30730246

**Objective**

The one who plants a tree plants hope

**Outcome**

Step to protect our surrounding environment

04 Event: Unnat Bharat Abhiyan 2.0 Date: 02-08-2018

No. of Students: 160 No. of Faculty: 12

Location: China Ogirala






## చిన ఓగిరాలలో సామాజిక సర్వే




సామాజిక సర్వే నిర్వహించిన ఇంజినీరింగ్ విద్యార్థుల బృందం

**చిన ఓగిరాల(ఉయ్యూరు), న్యూస్‌టుడే:** మండలం చిన ఓగిరాలలో కానూరు వి.ఆర్.సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గురువారం వివిధ అంశాలపై ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా సామాజిక సర్వే నిర్వహించారు. విద్యార్థులు గ్రామంలో సామాజిక, ఆర్థిక స్థితిగతులు, మరుగుదొడ్లు, డ్రైనేజి వ్యవస్థ, చెత్త సేకరణ, బయోగ్యాస్, వలసలు, జీవన పరిస్థితులు, ఆదాయ వనరులు తదితర అంశాలపై సర్వే నిర్వహించారు. గ్రామంలోని అన్ని ఇళ్లలోనూ ఈ సర్వే చేశారు. మాజీ సర్పంచి డి.చిన వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## Objective

Unnat Bharat Abhiyan is inspired by the vision of transformational change in rural development processes by leveraging knowledge institutions to help build the architecture of an Inclusive India.

## Outcome

Active participation of the students to collect the baseline survey the most important step for data analysis at China Ogirala.

05 Event: Unnat Bharat Abhiyan 2.0 Date: 05-08-2018

No. of Students: 160 No. of Faculty: 12

Location: China Ogirala



## Objective

Unnat Bharat Abhiyan is inspired by the vision of transformational change in rural development processes by leveraging knowledge institutions to help build the architecture of an Inclusive India.

## Outcome

Active participation of the students to collect the baseline survey the most important step for data analysis at China Ogirala

06 Event: Unnat Bharat Abhiyan 2.0 Date: 06-08-2018

No. of Students: 180 No. of Faculty: 12

Location: Kanuru






## కానూరులో సామాజిక సర్వే




సర్వేలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**కానూరు, న్యూస్‌టుడే :** స్థానిక వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కానూరులోని ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సామాజిక సర్వే చేపట్టారు. సోమవారం ఇంటింటికి వెళ్లి మరుగుదొడ్లు, చెత్త నిర్వహణ, ప్రభుత్వ పథకాలను ఏవిధంగా వినియోగించుకున్నారు? ప్రజలను అడిగి వివరాలు నమోదు చేశారు. గ్రామ దత్తతదారు అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి, ఈడే ప్రసాదు, ఎన్ఎస్ఎస్ బాధ్యులు కొల్లా నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## Objective

Unnat Bharat Abhiyan is inspired by the vision of transformational change in rural development processes by leveraging knowledge institutions to help build the architecture of an Inclusive India.

## Outcome

Active participation of the students to collect the baseline survey the most important step for data analysis at Kanuru

07 Event: Unnat Bharat Abhiyan 2.0 Date: 07-08-2018

No. of Students: 140 No. of Faculty: 12

Location: Kasaranenivaripalem






## కాసరనేనివారిపాలెంలో సామాజిక సర్వే




ప్రదర్శన నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

**కాసరనేనివారిపాలెం(కంకిపాడు), న్యూస్‌టుడే:** 'ఉన్నత్ భారత్ అభియాన్'లో భాగంగా మండలంలోని కాసరనేనివారిపాలెంలో కానూరులోని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మంగళవారం సామాజిక సర్వే నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితి, డ్రెయినేజి వ్యవస్థ, వ్యర్థాలు బయటకు పంపడం, మరుగుదొడ్ల వినియోగం, బయోగ్యాస్ ప్లాంటుల ఏర్పాటు, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత, అంటువ్యాధులు తదితర అంశాలపై ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కొల్లా నరేంద్ర, పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్, స్థానిక ప్రతినిధులు రాజాబాబు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## Objective

Unnat Bharat Abhiyan is inspired by the vision of transformational change in rural development processes by leveraging knowledge institutions to help build the architecture of an Inclusive India.

## Outcome

Active participation of the students to collect the baseline survey the most important step for data analysis at Kasaranenivaripalem.

08 Event: Unnat Bharat Abhiyan 2.0 Date: 15-08-2018

No. of Students: 150 No. of Faculty: 10

Location: Chodavaram




## Objective

Unnat Bharat Abhiyan is inspired by the vision of transformational change in rural development processes by leveraging knowledge institutions to help build the architecture of an Inclusive India.

## Outcome

Active participation of the students to collect the baseline survey the most important step for data analysis at Chodavaram.

ఆంధ్రజ్యోతి
విజయవాడ ● గురువారం 6 సెప్టెంబరు 2018
2
యువ
www.andhrajyothy.com



కానూరులో ఇంటింటికీ వెళ్లి సర్వే చేపడుతున్న విద్యార్థులు

'అవ్వా.. మీకు నెలనెలా పింఛన్ అందుతోందా? తాతగారు.. మీ ఊర్లో రోడ్లన్నీ బాగున్నాయా? రాత్రిపూట బస్సులు, ఆటోలు వస్తున్నాయా? అన్నా.. మీ కుళాయి నుంచి తాగునీరు సక్రమంగా సరఫరా అవుతోందా? చెల్లీ.. మీకు ప్రతినెలా రేషన్ సరకులు అందుతున్నాయా..' అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ, వ్యక్తిగత సమస్యలతోపాటు స్థానిక ఇబ్బందులను తెలుసుకునేందుకు కదిలింది యువసైన్యం. సైనికులై సామాజిక సర్వేను చేపట్టారు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు. కేంద్ర ప్రభుత్వ ఉన్నత భారత్ అభియాన్ సూచనల మేరకు కళాశాలకు చెందిన 125 మంది విద్యార్థులు 7 బృందాలుగా ఏర్పడి గ్రామీణ ప్రాంతాల్లో ఈ సర్వేను చేపట్టి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు.



# సర్వేజనా సుఖినోభవంతు

- అందరికీ ప్రభుత్వ పథకాలే లక్ష్యంగా విద్యార్థుల సర్వే
- ఉన్నత భారత్ అభియాన్ సూచనల మేరకే..
- గ్రామాల్లో సర్వే చేపడుతున్న యువత
- సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి..

**కానూరు (పెనమలూరు రూరల్), సెప్టెంబరు 5 :** గ్రామాల్లో కనీస వసతులు, మౌలిక సదుపాయాలు ఏమాత్రం ఉన్నాయి, వాటిని ఉపయోగించుకోవడంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పథకాలు అర్హులైన వారందరికీ అందుతున్నాయా? అసలు అమల్లోకి తెచ్చిన పథకాలు ఎంతమందికి తెలుసు.. అనే అంశాలపై విద్యార్థులు సామాజిక సర్వేను చేపట్టారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు మార్చి నుంచి ఈ సర్వేను ప్రారంభించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి వివరాలు తెలుసుకుని ఆ డేటాను ఆన్‌లైన్ ద్వారా ఉన్నత భారత్ అభియాన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ డేటా స్థానిక కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేల డ్యాష్ బోర్డులకు చేరుతుంది. ఒకవైపు బీటెక్ చదువుతూ, మరోవైపు సామాజిక బాధ్యతను నెరవేరుస్తూ సమస్యలను పరిష్కరించే మార్గాలను వెతుకుతున్న ఈ విద్యార్థులు అందరి ప్రశంసలు పొందుతున్నారు.

### 7 బృందాలు.. 125 మంది విద్యార్థులు

వెనుకబడి ఉన్న గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ఉన్నత విద్యనభ్యసించే యువతను భాగస్వాములను చేసి.. వారి ద్వారా సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను కనుగొనేందుకు ఉన్నత భారత్ అభియాన్ ఈ సర్వేను చేపట్టింది. ఇందులో భాగంగా ఉన్నత భారత్ అభియాన్ ద్వారా ఐఐటీ ఢిల్లీవారు నగరంలోని వీఆర్ సిద్ధార్థ, కేబీఎన్ కళాశాలకు ఈ అవకాశాన్ని ఇచ్చారు. వీఆర్ సిద్ధార్థలోని 7 విభాగాలకు చెందిన 125 మంది విద్యార్థులు 7 బృందాలుగా ఏర్పడి మార్చి నుంచి సర్వే ప్రారంభించారు. శని, ఆదివారాల్లో ఈ సర్వే జరుగుతుంది. పెనమలూరు నియోజకవర్గంలోని కానూరు (సివిల్, ఎలక్ట్రికల్ విభాగాల బృందం), చోడవరం (కంప్యూటర్ సైన్స్ బృందం), కాసర్నేనిపాలెం (ఈఐటీ బృందం), చిన ఓగిరాల (ఎలక్ట్రానిక్స్, ఐటీ బృందం), అమీనాపురం (మెకానికల్ బృందం) గ్రామాల్లో సర్వే చేపట్టారు. ఈ బృందానికి హెడ్‌గా నోడల్ ఆఫీసర్‌గా కొల్లా నరేంద్ర వ్యవహరిస్తున్నారు. ఇప్పటివరకు 2 వేల మందిని సర్వేచేసి ఆ డేటాను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.




సామాజిక సర్వే చేపడుతున్న వీఆర్ సిద్ధార్థ కళాశాల విద్యార్థుల బృందం

### సర్వే జరుగుతుంది ఇలా

ఉన్నత భారత్ అభియాన్ వారు అందించిన ప్రొఫార్మాలో వ్యక్తిగత సమాచారంతో పాటు 17 ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేవారి సంఖ్య, తాగునీరు, పారిశుధ్యం, డ్రెయినేజీ వ్యవస్థ, పశువులు, జంతువుల వివరాలు, వ్యవసాయం, విద్యుత్, రహదారులు, రవాణా ఇలా అనేక అంశాలపై సర్వే చేపడతారు. ఇంటింటికీ వెళ్లి ప్రొఫైల్‌లో పేర్కొన్న సదుపాయాలన్నీ అందుతున్నదీ లేనిదీ తెలుసుకుని దరఖాస్తులో నమోదు చేస్తారు. కొన్ని పథకాలకు అర్హులైనా లబ్ధి పొందకపోతే అధికారుల దృష్టికి తీసుకెళ్తారు.

### 50 శాతం సమస్యలను పరిష్కరిస్తాం



ఇంకా రెండు నెలల్లో సర్వే పూర్తవుతుంది. ఎప్పటికప్పుడు డేటాను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నాం. సర్వే పూర్తయ్యాక మా సిద్ధార్థ యాజమాన్యం ద్వారా ఆయా గ్రామాలవారీగా ఉన్న సమస్యలను స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి దాదాపు 50 శాతం సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. సర్వేలో మేజర్ సమస్యను గుర్తించి, అంచనాలు తయారుచేసి.. ప్రతిపాదనలు పంపితే రూ.లక్ష వరకు ఉన్నత భారత్ అభియాన్ వారు నిధులు కేటాయిస్తామన్నారు. అందుకే కానూరులో డ్రెయినేజీ సమస్యలను పరిష్కరించడానికి సివిల్ విభాగంతో చర్చలు జరుపుతున్నాం.

**- కొల్లా నరేంద్ర, నోడల్ ఆఫీసర్**

### నైపుణ్య శిక్షణ ఇవ్వాలి



గ్రామీణ ప్రాంత వాసుల్లో చాలా మందికి అనేక విషయాలపై అవగాహన లేదు. వారికి అందాల్సిన సదుపాయాలను కూడా చెప్పలేకపోతున్నారు. కేవలం చదువుకున్న వారు మాత్రమే చెప్పగలుగుతున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకుని గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్య శిక్షణను నిర్వహించి వారిని ఎడ్యుకేట్ చేయాలి.

**- పవిత్ర, ఈసీఈ**

### తాగునీరు కలుషితమవుతోంది



మేము సర్వే చేసిన నాలుగు గ్రామాల్లో తాగునీరు స్వచ్ఛంగా ఉండట్లేదు. కొన్ని గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్లు ఉన్నా దూరప్రాంతాలకు వెళ్లి నీరు కొనాల్సి వస్తోంది. కానూరు మెయిన్ రోడ్డులోని బార్‌షాపుల వల్ల రాత్రిపూట ఇంటికి వెళ్లాలంటే భయమేస్తోందని స్థానిక మహిళలు చెబుతున్నారు.

**- చరణ్ మనీష్, ఈఈఈ**

### కుటుంబ సమస్యలను తెలుసుకోగలుగుతున్నాం



ఇప్పటివరకు ఒక కుటుంబంలో ఇన్ని సమస్యలు ఉంటాయని తెలియదు. మొదటిసారి ఈ సర్వే ద్వారా అనేక విషయాలను తెలుసుకునే అవకాశం కలిగింది. దానితో పాటు ఆ సమస్యలను తోటిమిత్రులతో, అధ్యాపకులతో చర్చించి పరిష్కరించే మార్గాలను అన్వేషించే అవకాశం లభించింది.

**- వినయ్, ఈసీఈ**

### దోమల బెడద ఎక్కువ



ఏ గ్రామంలో చూసిన దోమల బెడద ఎక్కువగా ఉంది. అవగాహన రాహిత్యంతో ఇంటి ఎదుట, రోడ్డు పక్కన, ఖాళీ స్థలాల్లో చెత్త వేసేస్తున్నారు. పరిసరాల పరిశుభ్రత లేదు. అధికారులు సక్రమంగా పనిచేయట్లేదు. దోమలు విపరీతంగా పెరిగి విష జ్వరాలు సంభవిస్తున్నాయి.

**- వై.సాయిబిందు, సివిల్**

### సమన్వయం ఉండాలి



కానూరులో అత్యధిక శాతం మంది చదువుకున్న వారే. అయినా ఇరుగుపొరుగు వారితో సంబంధాలు ఉండవు. గ్రామస్తుల మధ్య సమన్వయం ఉంటే కొన్ని సమస్యలను స్వతహాగా పరిష్కరించుకోవచ్చు. ఇరుగుపొరుగు వారితో స్నేహ వాతావరణం కలిగేలా గ్రామాలవారీగా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలి.

**- జి.వెంకట భార్గవి, ఈసీఈ**

09 Event: Diabetic Camp and Seminar

Date: 23-08-2018

No. of Students: 50

No. of Faculty: 100

Location: VRSEC in association with Mohan's Diabetic Hospitals









## యువతలో పెరుగుతున్న మధుమేహం

కానూరు (పెనమలూరు రూరల్), ఆగస్టు 23: యువతలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోందని మోహన్స్ డయాబెటిక్ స్పెషాలటీస్ సెంటర్ చైర్మన్ డాక్టర్ సరిత అన్నారు. గురువారం వీఆర్ సిద్ధార్థ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధిపై అవగాహన కార్యక్రమం జరిగింది. సరిత కాకాని మాట్లాడుతూ యువతలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య 40 శాతం పెరిగిందన్నారు. ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని సూచించారు. శారీరక వ్యాయామం చేయాలన్నారు. ప్రిన్సిపాల్ ఏవీ రత్న ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర, గణిత శాస్త్ర అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 24 August 2018
epaper.andhrajyothy.com/c/31520943

**Objective**

To improve quality of diabetes care, particularly in relation to maternal health during pregnancy, as well as diabetic foot care. In addition the project also aims to address prevention through health promotion at the workplaces, schools and in community settings.

**Outcome**

Become a key driver in enhancing the lives of young people living with diabetes. Raise awareness of diabetes by being a powerful voice to improve education, access to quality care, quality of life, prevention of complications and type 2 diabetes, and to help end discrimination and stigma related to diabetes.

10 Event: Sanitary Napkins Distribution and Awareness Program Date: 06-09-2018

No. of Students: 120 No. of Faculty: 14

Location: ZPH School, Patamata









# విద్యార్థినిలకు శానిటరీ నాప్‌కిన్స్

పటమట హైస్కూల్లోని విద్యార్థినిలకు వీఆర్ సిద్ధార్థ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎ
వలంటీర్లు శానిటరీ నాప్‌కిన్స్‌ను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. కళాశాల
చెందిన ఎకో క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చాగర్లమూడి కవిత విద్యార్థినిలు నెలస
సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నాప్‌కిన్స్ వాడకంపై అవగాహ
కల్పించారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకులు రజని, మాధవి, హేమల
హైస్కూల్ హెచ్ఎం విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

-పటమట

ఆంధ్రజ్యోతి Fri, 07 September 2018
epaper.andhrajyothy.com/c/31941866

## Objective

A study by Rutgers has revealed that 89 per cent Indian women use cloth, 2 per cent use cotton wool, 7 per cent sanitary pads and 2 per cent ash during menstruation.

Among those who used cloth, 60 per cent changed it only once a day. These practices could explain why 14 per cent of girls reported menstrual infections. Those who are poor use rags, ash, or husk. Lack of menstrual hygiene results in diseases such as urinary/reproductive tract infections as well as bacterial vaginosis which is the proliferation of bacteria in the vagina.

## Outcome

Menstrual hygiene drive increases sanitary napkin use.

11 Event: Sanitary Napkins Distribution and Awareness Program Date: 07-09-2018

No. of Students: 50 No. of Faculty: 12

Location: ZPH School, Patamata Lanka






**కౌమారదశలో బాలికలు జాగ్రత్తగా ఉండాలి**



పటమట: కౌమారదశలో ఉన్న బాలికలు జాగ్రత్తలు పాటించాలని కానూరు వీఆర్ సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాల గణిత అధ్యాపకురాలు రజిని అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పటమటలంకలోని కొమ్మా సీతారామయ్య జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల్లో 'నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అంశంపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రుతుక్రమంపై మూఢనమ్మకాలు ఉన్నాయని, వీటిని అధిగమించాలని, చాలామంది బాలికలు శానిటరీ నాప్కిన్స్ ఎలా ఉపయోగించాలో తెలియటంలేదని, అవగాహన రాహిత్యంతో ఉపయోగించిన నాప్కిన్స్ లెట్రిన్‌లో పడేయటమో, కాల్చేటమో చేస్తున్నారని దీనివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయని అన్నారు. సందేహాలను నివృత్తి చేశారు. వలంటీర్లు ఝాన్సీ, అలేఖ్య పాల్గొన్నారు.

సాక్షి Sat, 08 September 2018
epaper.sakshi.com/c/3198002

## Objective

A study by Rutgers has revealed that 89 per cent Indian women use cloth, 2 per cent use cotton wool, 7 per cent sanitary pads and 2 per cent ash during menstruation.

Among those who used cloth, 60 per cent changed it only once a day. These practices could explain why 14 per cent of girls reported menstrual infections. Those who are poor use rags, ash, or husk. Lack of menstrual hygiene results in diseases such as urinary/reproductive tract infections as well as bacterial vaginosis which is the proliferation of bacteria in the vagina.

## Outcome

Menstrual hygiene drive increases sanitary napkin use.

12 Event: Seminar on Girls Health Problems                    Date: 08-09-2018

No. of Students: 50                    No. of Faculty: 10

Location: VRSEC Girls Hostel in Association with Anu Hospitals









## ఆహారపు అలవాట్లతో ఆరోగ్యం



మాట్లాడుతున్న వైద్యురాలు శ్రీదేవి

**కానూరు, న్యూస్‌టుడే :** విద్యార్థినులు మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రముఖ వైద్యురాలు శ్రీదేవి అన్నారు. శనివారం స్థానిక వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన సదస్సులో ఆమె మాట్లాడుతూ.. యుక్త వయసులో మొటిమలు రావడం, జుట్టు రాలిపోవడం వంటివి జరుగుతాయన్నారు. రుతుక్రమ సమయంలో విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యురాలు హిమబిందు వివరించారు. రత్నాకర్, బేబీరాణి, హేమలత, కవిత, ఎన్ఎస్ఎస్ బాధ్యులు కొల్లా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## Objective

Hair loss in teenage girls can cause emotional trauma at a critical time in their lives.

## Outcome

As young girls turn into growing teenagers, they go through many bodily changes, including changes in their hormones. These hormones then fluctuate their emotions, eating habits, and their hair growth. Eat a well-balanced diet at optimal caloric intake.

13 Event: Clay Vinayak Ideal Distribution

Date: 12-09-2018

No. of Students: 50

No. of Faculty: 10

Location: VRSEC

# విద్యాసంస్థల్లో సందడిగా గణనాథుడికి పూజలు

కానూరు(పెనమలూరు): కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఎకోక్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మట్టి వినాయకుడి ప్రతిమలు పంపిణీ చేశారు.కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వి.రత్నప్రసాద్ మట్టి వినాయకుడి ప్రతిమలు కాలేజీలో సిబ్బందికి, విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని ప్రతీ ఒక్కరూ కాపాడాలన్నారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఇటువంటి సేవలు అందించటంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్ర,డాక్టర్ చాగర్లమూడి కవిత, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.


మట్టి వినాయకుడి ప్రతిమలు అందచేస్తున్న ప్రిన్సిపాల్ రత్నప్రసాద్

కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోటరీక్లబ్ ఆఫ్ ఉయ్యూరు ఆధ్వర్యంలో మట్టి వినాయకుని విగ్రహాల పంపిణీని కేసీపీ సీఈఓ జి. వెంకటేశ్వరరావు ప్రారంభించారు. దండమూడి చౌదరి ఆధ్వర్యంలో ఉయ్యూరు సెంటర్‌లో నవధాన్యాలతో కూడిన మట్టి వినాయకుని


వినాయకుడి ప్రతిమలు తయారు చేస్తున్న విద్యార్థులు




పోరంకిలో వినాయకచవితి పండుగను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పండుగను ప్రకృతి సిద్ధంగా చేసుకోవాలన్నారు.అందుకే విద్యార్థులకు పర్యావరణం పై అవగహన కల్పించడానికి మట్టి వినాయకుడి విగ్రహాలు తయారీపై ప్రేరేపించామని వివరించారు.దాదాపు 50 మంది విద్యార్థులు పాల్గొని వినాయక విగ్రహాలు తయారు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థు

**Objective**

Importance Of Eco Friendly Ganesh Idols

The word Ganesha comes for “Gana” and “Isha”. Gana means flock (demigods) of followers of Lord Shiva and Isha means the Ruler. The in depth study of Lord Ganesha will be found in Mudgala Puran and Ganesha Puran. Hence the worshipping Lord Ganesh with strict rituals and spirituallity is required.

The purpose of Ganesh Chaturthi in pre independence era by Lokmanya Tilak served its purpose with greater effect and its purpose in present day has lost completely. Needless to say about Enviromental pollution, noise pollution and commercialisation.

The spirituality  and proper rituals are of utmost importance during Ganesh festival. Along with Vedic mantras, homas, archana and the most important thing is what type of idol should be worshipped.

**Outcome**

Steps towards reducing environmental pollution.

14 Event: Food Donation in Old Age Home

Date: 19-09-2018

No. of Students: 10

No. of Faculty: 02

Location: Kanuru






# వృద్ధులకు ఇంజినీరింగ్ విద్యార్థుల అన్నదానం



**కానూరులో వృద్ధులకు భోజనం పెడుతున్న ఇంజినీరింగ్ విద్యార్థులు**

కానూరు(పెనమలూరు): కానూరులో వృద్ధుల ఆశ్రయంలో వృద్ధులకు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు అన్నదానం చేశారు.కాలేజీకి చెందిన ఈసీఈ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు బుధవారం ఈ కార్యక్రమం చేపట్టారు.ఆశ్రమంలో సుమారు 40 మంది వృద్ధులకు భోజనం పెట్టి ,పండ్లు పంపిణీ చేసి వారితో కలసి విద్యార్థులు ఆనందంగా గడిపారు. విద్యార్థులు సమాజంలో సేవలు చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం చేశామని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్ర తెలిపారు.

సాక్షి Thu, 20 September 2018
epaper.sakshi.com/c/32343190

**Objective**

The Great Souls or the blessings of God are always come to us as Guests and thus they are being interpreted as God!.

**Outcome**

The joy of sharing is caring.

15 Event: Rs. 17,500.00 Worth Note Books distribution Date: 27-09-2018

No. of Students: 10 No. of Faculty: 04

Location: ZPH School, Tadigadapa






# రాత పుస్తకాల అందజేత



రాత పుస్తకాలు పంపిణీ చేస్తున్న వీఆర్ సిద్ధార్థ అధ్యాపకులు

**కానూరు (పెనమలూరు రూరల్), సెప్టెంబరు 27 :** వీఆర్ సిద్ధార్థ కళాశాలలోని ఎన్ఎస్ఎస్, ఎకో క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం తాడిగడప జడ్పీ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా రాత పుస్తకాలను పంపిణీ చేశారు. కళాశాలలోని పాతపుస్తకాలను రీసైక్లింగ్ చేయించి వాటి ద్వారా వచ్చిన 17,500 లతో రాత పుస్తకాలను కొనుగోలు చేసి పంపిణీ చేసినట్లు కళాశాల అధ్యాపకులు తెలిపారు. మొదటి సంవత్సరం ఇన్‌చార్జి రత్నాకర్, ఎకో క్లబ్ కో ఆర్డినేటర్ చాగర్లమూడి కవిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర, ఐటీ విభాగానికి చెందిన వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 28 September
https://epaper.anc

**Objective**

To render assistance to less privileged children for education, care to establish social welfare

**Outcome**

Donation of Books, helping them to get education, is helping hand to think.

16 Event: Swachh Bharat Abhiyan 2.0 Date: 30-09-2018

No. of Students: 470 No. of Faculty: 20

Location: Ameenapuram










# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సామాజిక సర్వే



గ్రామంలో స్థానికుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

పమిడిముక్కల : మండలంలోని అమీనపురంలో మంగళవారం విజయవాడ వెలగపూడి రామకృష్ణ సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విధ్యార్థులు ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సామాజిక సర్వే నిర్వహించారు. వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి సంఖ్య, తాగునీరు, పారిశుద్ధ్యం, పశువులు, వ్యవసాయం, విద్యుత్ వివరాలు అడిగి తెలుసుకొన్నారు. గ్రామంలో కనీస వసతులు, మౌలిక సదుపాయాల వివరాల తెలుసుకొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందుతున్నదీ, లేనిదీ అనే అంశాలపై సర్వేచే పట్టారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కొల్లా నరేంద్ర పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దొప్పలపూడి శంకరరావు, పోరంకి శివవరప్రసాద్, మోరంపూడి కోటంరాజు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 03 October 2018
epaper.sakshi.com/c/32768596

## Objective

Unnat Bharat Abhiyan is inspired by the vision of transformational change in rural development processes by leveraging knowledge institutions to help build the architecture of an Inclusive India.

## Outcome

Active participation of the students to collect the baseline survey the most important step for data analysis at Ameenapuram.

17 Event: Old Age Home Visit on the occasion of World Old People Day

Date: 01-10-2018

No. of Students: 10

No. of Faculty: 02

Location: Kanuru



# వృద్ధులను ప్రేమతో ఆదరించి గౌరవించాలి

**వృద్ధుల ఆశ్రమంలో..**

కానూరు వృద్ధుల ఆశ్రమంలో వీఆర్ సిద్ధార్థ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.వారితో ఆనందంగా గడిపారు.ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.



కానూరు వృద్ధుల ఆశ్రయంలో పండ్లు అందజేసిన విద్యార్థులు

సాక్షి Tue, 02 October 2018
epaper.sakshi.com/c/32753380

**Objective**

The Great Souls or the blessings of God are always come to us as Guests and thus they are being interpreted as God!

**Outcome**

The joy of sharing and value of time

18 Event: Mega Blood Donation Camp (RedCross) Date: 05-10-2018

No. of Students: 60 No. of Faculty: 02

Location: Stella College Indoor Stadium, Benz Circle





## ఎన్ఎస్ఎస్ వలంటీర్ల రక్తదానం



రక్తదానం చేస్తున్న వీఆర్ సిద్ధార్థ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

**కానూరు (పెనమలూరు రూరల్), అక్టోబరు 5 :** వీఆర్ సిద్ధార్థ కళాశాలకు చెందిన 60 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శుక్రవారం రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మేరీస్ స్టెల్లా కళాశాల ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తాన్ని అందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కొల్లా నరేంద్ర, అధ్యాపకులు యు.వి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 06 October
https://epaper.a

**Objective**

To create awareness and motivate people for Blood Donation. Starting from Colleges
To help anyone, in case of any requirement for blood.
To end the concept of replacement donation by ensuring continuous supply of blood through Voluntary Blood Donation blood banks.
To continuously organize Blood Donation Camps

**Outcome**

Blood donation is a wonderful way of giving back a life, care taken to ensure the safety of *both* donors and recipients

19 Event: World Restart A Heart Day

Date: 23-10-2018

No. of Students: 500

No. of Faculty: 20

Location: VRSEC Auditorium








# విద్యార్థులకు ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలి

**కానూరు(పెనమలూరు):** విద్యార్థులకు ప్రథమ చికిత్సపై అవగహన ఉండాలని డాక్టర్ శ్రీలక్ష్మీ అన్నారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో మంగళవారం వరల్డ్ రీస్టార్ట్ హార్ట్ డే సందర్భంగా నాగార్జున ఆస్పత్రి, ఇండియన్ సొసైటీ ఫర్ ఎనస్తీషియా ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ప్రథమ చికిత్సపై అవగహన పెంచుకుంటే ఏదన్నా ఘటనలు జరిగినప్పుడు వెంటనే వైద్యసాయం చేయవచ్చని వివరించారు.ప్రధానంగా గుండె సంబంధిత ఇబ్బందులు వచ్చినప్పుడు అత్యవసర వైద్య సేవలు అవసరం ఉంటుందని తెలిపారు.ఆస్పత్రికి తీసుకువెళ్లే లోపు ఇలాంటి వైద్య సేవలు అవసరం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎవి.రత్నప్రసాద్, ఫస్టు ఇయర్ ఇన్‌ఛార్జి రత్నాకర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్ర, పీడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



**హార్ట్‌అటాక్‌కు గురైన వారికి ప్రథమ చికిత్స ఎలా చేయాలో విద్యార్థినులకు శిక్షణ**

**పీవీపీలో.**

కాగా ఇదే కార్యక్రమం పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో కూడా నిర్వహించారు. విద్యార్థులకు డెమో ద్వారా ప్రథమ చికిత్స ఎలా చేయాలో చూపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివాజీ బాబు,ప్రొఫెసర్లు రాజేంద్ర ప్రసాద్, పద్మనాభ రాజు,ఆదిలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 24 October 2018
epaper.sakshi.com/c/33369806

## Objective

A FIRST AID on a heart attack is a medical emergency. **CPR** training

Steps one should do

- Call local emergency number.
- If you think you or someone else is having a heart attack.
- to begin cardiopulmonary resuscitation (CPR)

## Outcome

The sooner the person gets first aid, the better the chance of survival.
Prompt medical treatment to reduce the amount of heart damage.

20 Event: New Voter Enrollment Drive

Date: 30-10-2018

No. of Students: 30

No. of Faculty: 15

Location: VRSEC



## ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండాలి



దరఖాస్తు అందజేస్తున్న విద్యార్థిని

కానూరు (పెనమలూరు రూరల్), అక్టోబరు 30 : వీఆర్ సిద్ధార్థ యాజమాన్యం కళాశాలలో ఓటు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులతో దరఖాస్తులను పూర్తి చేయించారు. వారం రోజులుగా నిర్వహిస్తున్న ఓటు నమోదు మంగళ వారంతో పూర్తవడంతో దరఖాస్తులను కళాశాల యాజమాన్యం పెనమలూరు తహసీల్దారు మురళీకృష్ణ కు అందజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొల్లా నంంద్ర, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 31 October 2018
https://epaper.andhı

## Objective

Voter Registration Drive

## Outcome

To encourage enrollment of young voters, a one week programme to the students in college to bring awareness of individual responsibility in building nation.

21 Event: Seminar on Energy Conservation

Date: 29-11-2018

No. of Students: 30

No. of Faculty: 05

Location: VRSEC






# ఎనర్జీ సేవింగ్ పై అవగాహన

**కానూరు (పెనమలూరు రూరల్), నవంబరు 29 :** ఏకో క్లబ్, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వీఆర్ సిద్ధార్థ కళాశాలలో గురువారం ఎనర్జీ సేవింగ్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఎన్జర్వేషన్ సీఈవో చంద్రశేఖర రెడ్డి విద్యార్థులకు గ్రీన్ సేవింగ్ పై అవగాహన కల్పించారు .గ్రీన్ ఎనర్జీ సొల్యూషన్స్ ఫౌండర్ కె. మధు బాబు, ఏకో క్లబ్ కో ఆర్డినేటర్ చాగర్ల మూడి కవిత, సభ్యులు శ్రీలక్ష్మి, మౌనిక, దుర్గాభవాని, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 30 November
https://epaper.a

## Objective:

A fresh take on how best to build an *energy-awareness* campaign to encourage people to *save energy*

## Outcome:

*Energy awareness* is as much as other integral parts such as safety. Becoming committed to *saving energy* has positive effects.

22 Event: Blood donation and grouping camp

Date: 10-01-2019

No. of Students: 350

No. of Faculty: 04

Location: VRSEC






## 50 మంది వీఆర్ సిద్ధార్థ విద్యార్థుల రక్తదానం

కానూరు (పెనమలూరు రూరల్), జనవరి 9 : వీఆర్ సిద్ధార్థలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో న్యూసిటీ బ్లడ్ బ్యాంకు సహకారంతో బుధవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ప్రిన్సిపల్ ఏ.వి. రత్నప్రసాద్ శిబిరాన్ని పరిశీలించి, రక్తాన్ని అందజేసిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో న్యూసిటీ బ్లడ్ బ్యాంక్ అడ్మినిస్ట్రేటర్ పిన్నమనేని కల్యాణి, టెక్నికల్ ఇన్‌చార్జి సురేష్, కళాశాల సిబ్బంది కొల్లా నరేంద్ర, నారాయణ, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ రత్నప్రసాద్

ఆంధ్రజ్యోతి Thu, 10 January 2019
https://epaper.andhrajyothy.com/c/35640635

### Objective:

To create awareness and motivate people for Blood Donation. Starting from Colleges
To help anyone, in case of any requirement for blood.
To end the concept of replacement donation by ensuring continuous supply of blood through Voluntary Blood Donation blood banks.
To continuously organize Blood Donation Camps

**Outcome**

During examination time, when donors are not available, active participation of students.

Blood donation is a wonderful way of giving back a life, care taken to ensure the safety of *both* donors and recipients

23

Event: Chatrapahti Awards 2019

Date: 17-02-2019

No. of Students: 0

No. of Faculty: 01

Location: Swarna Vedika, Nellore



## ‘కొల్లా’కు ఛత్రపతి అవార్డు



కానూరు(పెనమలూరు): సమాజానికి ఉత్తమ సేవలు అందించిన సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కొల్లా నరేంద్రకు రాష్ట్రస్థాయిలో ఛత్రపతి అవార్డు వచ్చింది. నెల్లూరులో ఆదివారం స్వర్ణవేదిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానానికి కృషి చేసిన మోటివేటర్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమం జరిగింది. రక్త దాన శిబిరాల నిర్వహణ, ఉత్తమ సేవలు అందించిన నరేంద్రకు ఈ సందర్భంగా ఛత్రపతి అవార్డును డిఫెన్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.బాలలత (ఐఏఎస్) కొల్లాకు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అర్జున్ అవార్డు గ్రహీత బచినేపల్లి శేఖర్ బాబు, శివాజీ యూత్ ఫౌండేషన్ చైర్మన్ ఎం.భాస్కరనాయుడుతో పాల్గొన్నారు. కొల్లాకు అవార్డు రావటం పై కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

సాక్షి Tue, 19 February 2019
https://epaper.sakshi.com/c

**Objective:**

**"Chatrapati Award"** on occasion of "**Chatrapathi Shivaji Maharaj birth anniversary**". This award is given every year to the people who have done exemplary service in the social service field, blood donation and cleanliness of surroundings.

**Outcome**

National Service Scheme has been awarded with Chatrapathi Award 2019 by Sivaji Youth Foundation, Andhra Pradesh.

24 Event: Sanitary Napkins Distribution and Awareness Program
Date: 25-02-2019

No. of Students: 305
No. of Faculty: 10

Location: ZPH School, Tadigadapa



# విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన



**తాడిగడప జెడ్పీ విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న వలంటీర్లు**

తాడిగడప(పెనమలూరు) : తాడిగడప జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థినులకు ఆరోగ్యం, నెలసరిపై అవగాహన కల్పించారు.కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో ఐటీ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్, ఎకోక్లబ్ వలంటీర్లు సోమవారం పాఠశాలలో ఈ మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు విద్యార్థినులతో మమేకమై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించారు.విద్యార్థినులకు శానిటరీ న్యాప్‌కిన్స్ వాడకంపై అవగాహన కల్పించి న్యాప్‌కిన్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎకోక్లబ్ కోఆర్డినేటర్ చాగర్లమూడి కవిత, ఇన్‌చార్జి హెచ్ఎం శారద,ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

సాక్షి Tue, 26 February 2019
https://epaper.sakshi.com/c/37075837

## న్యాప్‌కిన్స్ పంపిణీ



విద్యార్థినులకు శానిటరీ న్యాప్‌కిన్స్‌ను పంపిణీ చేస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

**కానూరు (పెనమలూరు రూరల్), ఫిబ్రవరి 25:** వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్, ఎకో క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం తాడిగడప జిల్లాపరిషత్ పాఠశాలలోని విద్యార్థినులకు శానిటరీ న్యాప్‌కిన్స్‌ను ఉచితంగా అందజేశారు. పాఠశాలకు వెళ్లిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు విద్యార్థినులతో ముచ్చటించారు. నెలసరి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఎకో క్లబ్ కోఆర్డినేటర్ చాగర్లమూడి కవిత, పాఠశాల హెచ్ఎం శారద, ఉపాధ్యాయులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 26 February
https://epaper.ar

## Objective

A study by Rutgers has revealed that 89 per cent Indian women use cloth, 2 per cent use cotton wool, 7 per cent sanitary pads and 2 per cent ash during menstruation.

Among those who used cloth, 60 per cent changed it only once a day. These practices could explain why 14 per cent of girls reported menstrual infections. Those who are poor use rags, ash, or husk. Lack of menstrual hygiene results in diseases such as urinary/reproductive tract infections as well as bacterial vaginosis which is the proliferation of bacteria in the vagina.

## Outcome

Menstrual hygiene drive increases sanitary napkin use.

25 Event: Blankets and Food distribution

Date: 27-02-2019

No. of Students: 10

No. of Faculty: 01

Location: VRSEC






**వృద్ధులకు దుప్పట్ల పంపిణీ**

**పటమట, ఫిబ్రవరి 27:** వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మంగళవారం రాత్రి బెంజిసర్కిల్ వద్ద రోడ్డు పక్కన, ఫుట్‌ఫాత్‌లపై ఉంటున్న అనాథ వృద్ధులకు ఉచితంగా దుప్పట్లను, ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ప్రతి వారం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఏదో ఒక సేవా కార్యక్రమాలను చేపడుతుండటం అభినందనీయమని ప్రిన్సిపాల్ ఏవీ రత్న ప్రసాద్ అన్నారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర పర్యవేక్షించారు.

ఆంధ్రజ్యోతి Thu, 28 February https://epaper.a

**Objective**

To know our surrounding how people live providing them food helping them protect them from cold weather.

**Outcome**

The joy of sharing by providing warmth when needed.

After distribution, students started appreciating the little things in life -- after seeing people who don’t have them.

To overcome insignificant and immaterial things and start to appreciate the bigger picture of life.

26 Event: Geometry Boxes Distribution

Date: 16-03-2019

No. of Students: -

No. of Faculty: 05

Location: ZPH School, Patamata



epaper.eenadu.net



వెలగపూడి రామకృష్ణ సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పటమటలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్సులను శనివారం పంపిణీ చేశారు. గణిత విభాగానికి చెందిన డాక్టర్ హేమలత, కళాశాల ఎకో క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కవిత, పాఠశాల హెచ్ఎం ఉదయలక్ష్మి, కళాశాల గణిత విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ రజని, మాధవి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కొల్లా నరేంద్ర పాల్గొన్నారు. - **పటమట, న్యూస్‌టుడే**

Date : 17/03/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, VIJAYAWADA EAST ) PageNo : Page 01

**Objective**
To know our surrounding how people live
To take part in providing children's needs.

**Outcome**
The joy of sharing


27 Event: Voter Awareness Drive

Date: 23-03-2019

No. of Students: 500

No. of Faculty: 50

Location: VRSEC






ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించుకుందాం - ఓటు హక్కును వినియోగించుకుందాం
NATIONAL SERVICE SCHEME
ISHNA SIDDHARTHA ENGINEERING COLLEGE



ఈనాడు
epaper.eenadu.net

కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించడానికి ఓటు అనే ఆంగ్ల అక్షర క్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిలబడ్డారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ బాధ్యుడు కొల్లా నరేంద్ర మాట్లాడుతూ పోలింగ్ శాతాన్ని పెంచడానికి సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.

- న్యూస్‌టుడే, కానూరు



Date : 22/03/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI ) PageNo : Page 19

ఈనాడు
epaper.eenadu.net



## ఓటరు చైతన్య సంతకం

కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో యువ ఓటర్లలో చైతన్యం కలిగించడానికి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బ్యానర్‌పై శనివారం ఉదయం సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ఏవీరత్న ప్రసాద్ సంతకం చేసి ప్రారంభించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం- ఓటు హక్కును వినియోగించుకుందాం పేరుతో 5 అడుగుల ఎత్తు, 20 అడుగుల వెడల్పు ఉన్న బ్యానర్‌పై ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 500 మంది యువ ఓటర్లు సంతకం చేసి స్ఫూర్తిని చాటారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ బాధ్యుడు కొల్లా నరేంద్ర పర్యవేక్షించారు.

- కానూరు, న్యూస్‌టుడే

Date : 24/03/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI ) PageNo : Page 14-15

## 500 మంది విద్యార్థుల సంతకాల సేకరణ

### వీఆర్ సిద్ధార్థ కళాశాలలో..

కానూరు (పెనమలూరు రూరల్), మార్చి 23: ఈ ఏడాది నూతనంగా ఓటు హక్కు పొందిన యువత తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వీఆర్ సిద్ధార్థ కళాశాలలో సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఏవి రత్నప్రసాద్ తొలి సంతకం చేసి ప్రారంభించారు.. కళాశాలకు చెందిన దాదాపు 500 మంది ఓటు హక్కు కలిగి ఉన్న విద్యార్థులు సంతకాలు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కొల్లా నరేంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఓటు వేస్తామని సంతకాలు చేస్తున్న విద్యార్థినులు

ఆంధ్రజ్యోతి Sun, 24 March 2019
https://epaper.andhrajyothy.com/c/37876731

## Objective

Voter Awareness Drive

## Outcome

To encourage awareness of individual responsibility in building nation. Right to vote.

28 Event: Old age home visit

Date: 25-03-2019

No. of Students: -10

No. of Faculty: 01

Location: Valluri Navaratnam Charitable Trust, Poranki





## వృద్ధులకు ఎన్ఎస్ఎస్ వలంటీర్ల అన్నదానం



వృద్ధులకు అన్నం వడ్డిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

**పోరంకి (పెనమలూరు రూరల్), మార్చి 25 :** వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలోని ఈసీఈ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సోమవారం పోరంకి ప్రభునగర్‌లోని వల్లూరిపల్లి నవరత్నం చారిటబుల్ ట్రస్టులో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు అన్నదానం చేశారు. చారిటబుల్ ట్రస్టుకు వెళ్లిన వలంటీర్లు వృద్ధులతో సరదాగా గడిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొల్లా నరేంద్ర, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 26 March 2019
https://epaper.andhrajyothy.com/c/37942851

ఈనాడు
epaper.eenadu.net



స్థానిక వీఆర్ సిద్ధార్థ ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు పోరంకి వృద్ధాశ్రమంలో వృద్ధులకు సోమవారం అన్నసమారాధన చేశారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ బాధ్యుడు కొల్లా నరేంద్ర పర్యవేక్షించారు.

– న్యూస్‌టుడే, కానూరు

Date : 26/03/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, PENAMALURU )
PageNo : Page 03

**Objective**

The Great Souls or the blessings of God are always come to us as Guests and thus they are being interpreted as God! To know our surrounding how people live. To take part in providing to meet old people needs.

**Outcome**

The joy of sharing and value of time

29 Event: Guest Lecture on '**Women Wellness**' Date: 30-03-2019

No. of Students: 03 No. of Faculty: 60

Location: Mechanical Seminar Hall, VRSEC







ఈనాడు
epaper.eenadu.net

**మహిళలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి**

ప్రసంగిస్తున్న డాక్టర్ సుదీప్తివర్ధన్

**కానూరు, న్యూస్‌టుడే:** మహిళలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్యురాలు సుదీప్తి వర్ధన్ అన్నారు. స్థానిక వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం మహిళలకు ఆరోగ్యంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోజూ తీసుకునే ఆహారం, ఆరోగ్యంపై పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో కొల్లా నరేంద్ర, బేబీరాణి, వీ.మధులత పాల్గొన్నారు.

Date : 31/03/2019 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 01

**Objective:**

If you educate a man you educate an individual, but if you educate a woman you educate a family (nation). If a woman is well the family is healthy

**Outcome:** The joy of sharing enough time on individual health, to increase the efficiency at home and at work place

30 Event: Young Voter Awareness Program in association with Eenanu    Date: 09-04-2019

No. of Students: 500    No. of Faculty: 25

Location: EIE Seminar Hall, VRSEC

ఈనాడు
epaper.eenadu.net

# ఓటు వేద్దాం.. వేయిద్దాం

న్యూస్‌టుడే, కానూరు

ప్రతి ఒక్కరు ఓటు వేయడంతోపాటు ఇతరులతో కూడా ఓటు వేయించి సమర్థులకు పట్టం కట్టేలా యువత కీలక బాధ్యత పోషించాలని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎ.వి.రత్నప్రసాద్ అన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో ఆ కళాశాలలో జరిగిన యువ ఓటరు చైతన్య సదస్సులో ఆయన మాట్లాడారు. యువత భవిష్యత్తు దృష్ట్యా అనువజ్ఞులను, విజన్ ఉన్న నేతలను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంబీఏ విభాగాధిపతి ఎన్‌సీఎస్ రావు, ఎంసీఏ విభాగాధిపతి అంజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ బాధ్యులు కొల్లా నరేంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాలు వెల్లడించారు.





సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ఏవీ రత్నప్రసాద్

✦ సమర్థులకే పట్టం కడదాం

✦ 'ఈనాడు' ఓటరు చైతన్య సదస్సుల్లో యువత

### పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యం



రాష్ట్ర విభజన తరువాత ఇప్పుడిప్పుడే రాష్ట్రం కోలుకుంటోంది. ఈ తరుణంలో ఎన్నికలు జరుగుతుండటం కీలక అంశం. ఓటర్లు చాలా విజ్ఞత ప్రదర్శించి ఓటు వేయాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాంతంలో మెండుగా పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది. లేకుంటే ఉద్యోగాల కోసం తల్లిదండ్రులను వదిలి పరాయి రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. ఇలాంటి అంశాలను పాలకులు పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.

**- టి.కార్తీక్, ఆంజనేయులు, హర్షవర్దన్, ఎంబీఏ**

### ఓటు వేయడం మన బాధ్యత



ఓటు అనేది ప్రజాస్వామ్యానికి పునాది వంటిది. ఇది పది కాలాల పాటు సజీవంగా ఉండాలంటే ఓటు ప్రాధాన్యతను తెలుసుకొని ఓటు హక్కును విధిగా సద్వినియోగం చేసుకోవాలి. ఎన్ని పనులున్నా ఈనెల 11న జరిగే ఎన్నికల్లో యువత తప్పకుండా ఓటు వేయాలి. సినిమాకు 3 గంటలు కేటాయించే వారు.. అరగంట సేపు క్యూలో నిలబడటానికి ఎందుకు వెనకడుగు వేస్తారు? ఈ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించేవి. మేము ఓటు వేయడమే కాకుండా ఇతరులకు కూడా ఓటు విలువ చెప్పి ఓటు వినియోగించుకొనేందుకు కృషి చేస్తాం.

**- మెర్సీ శైలజ, స్నిగ్ధబాల, భావన, ఎంబీఏ**

### ప్రలోభాలకు లొంగేది లేదు



ప్రస్తుతం కొన్ని పార్టీలు ఓటుకు నోటు ఇస్తున్నాయి. అది ఏమాత్రం మంచి పద్ధతి కాదు. డబ్బులు తీసుకుని వ్యక్తిత్వం చంపుకోకూడదు. ఇటువంటి వాటిని ఎలాంటి పరిస్థితుల్లోను ప్రోత్సహించరాదు. నీతి, నిజాయతీతో సేవలందించే నాయకులకు ఓటేయాలి. మంచి నేతలను ఎన్నుకుంటే రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తుంది.

**- అంజలి, యజ్ఞతేజ, భవాని, ఎంసీఏ**

### అందరిలో చైతన్యం కలిగించాలి



ఓటు విలువపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు వారిలో చైతన్యం కల్గిస్తాం. చదువుకున్న యువతగా ఆ బాధ్యత మాపై కూడా ఉంది. ఏప్రాంతాల్లో చైతన్యం తక్కువగా ఉందో గుర్తించి ఆప్రాంతాలకు వెళ్లి ప్రచారం చేస్తాం. నేతల గురించి.. వారి హామీల గురించి అందరికీ అర్థమయ్యేలా విశదీకరిస్తాం. ఓటు వేద్దాం.. అందరితో వేయిద్దాం అనే నినాదంతో ప్రజల్లోకి వెళతాం.

**- వేణు, పరమేశ్వర్, మణికంఠ, ఎంసీఏ**

Date : 10/04/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI, PENAMALURU ) PageNo : Page 03